WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక


ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 190 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 4 జూలై 2025 | వెల : 2-00

# నిఘా నీడలో ఎమ్మెల్యేలు

నాన్ సీరియస్ కేటగిరీలోని ఎమ్మెల్యే జాబితా రెడీ

ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకుండా సొంత పనులపైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

వారు నియోజకవర్గానికి దూరంగా వ్యాపారాలు ప్రధానంగా వ్యాపకం చేసుకుంటూ కాలం వెళ్ల దీస్తున్న ఎమ్మెల్యేలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.



స్వర్ణసాగరం విజయవాడ

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కొందరు ఎమ్మెల్యేలపై ఆగ్రహంతో ఉన్నారు. నాన్ సీరియస్ కేటగిరీలోని ఎమ్మెల్యే జాబితా రెడీ అవుతుంది. ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యేగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకుండా సొంత పనులపైనే దృష్టి పెడుతున్న ఎమ్మెల్యేల జాబితాను సిద్ధం చేస్తున్నట్లుసమాచారం. వారు నియోజకవర్గానికి దూరంగా వ్యాపారాలు ప్రధానంగా వ్యాపకం చేసుకుంటూ కాలం వెళ్ల దీస్తున్న ఎమ్మెల్యేలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఇప్పటికే పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో గైర్హాజరయిన ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు నాయుడు యాభై మంది సమావేశానికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వారిని వ్యక్తిగతంగా పిలిచి క్లాస్ పీకాలని నిర్ణయించారు. . కొందరు సమావేశానికి వచ్చి సంతకాలు చేసి వెళ్లడం కూడా చంద్రబాబు సీరియస్ అయ్యారు. పార్టీ అధినేతగా, ముఖ్యమంత్రిగా తాను సమావేశంలో ఎక్కువ సేపు సమావేశంలో గడిపితే కనీసం కూర్చునే ఓపిక లేని ఎమ్మెల్యేలను ఉపేక్షించడం అనవసరమని భావిస్తున్నారు. ఆధ్యాత్మక పర్యటనలకు, విదేశీ పర్యటనలకు వెళ్లడం మంచిదేనని, అయితే సమయం సందర్భం ఉండాలి కదా అని చంద్రబాబు నేతలను నిలదీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేటి నుంచి తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం ప్రారంభం కానుండటం, నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరగుతుండటంతో ఇది పూర్తయిన తర్వాత వ్యక్తిగతంగా ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. . నాటా, అటా సభలకు ముందుగానే అమెరికా ప్రయాణం పెట్టుకున్న వారి విషయంలోనూ చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. అయితే దీంతో పాటు



## భారత్‌పై ‘ఆర్థిక బంకర్ బస్టర్’

- అమెరికాకు ఆందోళనలు తెలియజేశామన్న జైశంకర్
- తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నాం
- ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉంది
- ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం

# దిద్దుబాటుకు తొలి అడుగు

- ఒకే కార్యక్రమంతో రెండు లక్ష్యాలపై గురి
- ఏడాది విజయాలను ప్రజలకు చెప్పడం
- దారి తప్పిన ఎమ్మెల్యేలను గాడినపెట్టడం
- మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు
- పార్టీ శ్రేణులన్నీ నెల రోజులు జనంలోనే
- కార్యాలయానికీ రావద్దని స్పష్టమైన ఆదేశం
- 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే అడుగులు
- జనంతో మమేకమయ్యేలా బాబు వ్యూహం



స్వర్ణసాగరం విజయవాడ

సుపరిపాలనలో ‘తొలి అడుగు’ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు అందివచ్చిన ఓ అవకాశంగా భావిస్తున్నారు. జనంలో ప్రభుత్వం పట్ల సానుకూలత కొనసాగేలా తొలి ఏడాది నుంచే జాగ్రత్తలు తీసుకుం టున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ శ్రేణులు నెల రోజుల పాటు జనంతో మమేకమయ్యేలా ‘తొలి అడుగు’కు రూపకల్పన చేశారు. 2019 ఎన్నికల నాటి పరిస్థితి 2029లో పునరావృతం కాకూడదన్న లక్ష్యంతో ఇప్పటి నుంచే అడుగులు వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో నాటి టీడీపీ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ‘చంద్రబాబు ముద్దు.. ఎమ్మెల్యేలు వద్దు’ అని ప్రజలు భావించడంతో..చంద్రబాబు పట్ల సానుకూలత ఉన్నా, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత కారణంగా టీడీపీ ఘోరపరాజయాన్ని చవిచూసింది. ఈ పరిస్థితి మళ్లీ రాకుండా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నుంచే ఆయన దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నారు.

- మిగతా3లో



## ఎన్నికల్లో అసాధారణంగా ఓటర్లు పెరగడంపై ఈసీకి ఫిర్యాదు చేశాం

- ఈవీఎంలపై ఉన్న టెక్నికల్ అనుమానాలపై ఈసీకి వివరించాం
- గత ఎన్నికల్లో చివరి గంటలో పోలింగ్ శాతంపై వివరణ కోరాం
- కేంద్ర ఎన్నికల సంఘం మమ్మల్ని ఆహ్వానించింది.
- వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి
- చివరి గంటలో పోలింగ్ శాతంపై చర్చ..



## భాజపాతో ‘చేయి’కలిపింది

- కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు: కేజ్రీవాల్
- ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించింది
- కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన ‘ఇండియా’ కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమే

# పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

మంత్రి నిమ్మల రామానాయుడు

“2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం

పూర్తికాదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేసేలా పనులు కొనసాగుతున్నాయి

వరదల్లోనూ పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం”



# విద్దుబాటుకు తొలి అడుగు



-మొదటిపేజీ తరువాయి

టీడీపీకి చెందిన కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లోనే ఉండని పరిస్థితి. మరికొందరు సెటిల్‌మెంట్లు, నెలవారీ వసూళ్ల దందాల్లో మునిగితేలుతున్నారు. మద్యం షాపులు, రేషన్ షాపుల నుంచి కూడా వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

వీరికి సంబంధించిన నివేదికలన్నీ తెప్పించుకుంటున్న చంద్రబాబు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలను హెచ్చరిస్తూ వస్తున్నారు. 'ప్రతి ఆరు నెలలకోసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నా. మంచి చేస్తే అభినందిస్తా. ప్రోత్సహిస్తా. తప్పు చేస్తే మాత్రం దూరం పెడతా. అవసరమైతే వదులుకుంటా' అని పార్టీ సమావేశాల్లో సీఎం స్పష్టంగా చెబుతున్నారు. అయినా చాలా మంది ఎమ్మెల్యేల తీరు మారడం లేదు. ప్రభుత్వం ఎంత కష్టపడుతున్నా.. ఎన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా.. ఎమ్మెల్యేల తీరుతో అవన్నీ బూడిదలో పోసిన పన్నీరుగా మారుతున్నాయని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే ప్రజాప్రతినిధులను జనంలోకి పంపడం సత్ఫలితాలను ఇస్తుందని భావించిన టీడీపీ పెద్దలు, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమాన్ని దానికి మార్గంగా ఎంచుకున్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం కూటమి ప్రభుత్వం సాధించిన ఏడాది విజయాలను ప్రజలకు వివరించడమే అయినా.. దారి తప్పుతున్న పార్టీ ప్రజాప్రతినిధులను సరిదిద్దడాన్ని మరో లక్ష్యంగా చంద్రబాబు నిర్దేశించుకున్నారు. దీనికి ప్రజాప్రతినిధులను జనంబాట పట్టించడం ఒక్కటే మార్గంగా ఎంచుకున్నారు.

ప్రజాప్రతినిధులు జనంలోకి వెళ్లడం ద్వారా ప్రజాసమస్యలపై దృష్టి సారిస్తారని, తద్వారా వారిపై వ్యతిరేకత కాస్తయినా తగ్గుముఖం పడుతుందన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది. తొలి అడుగు కార్యక్రమం ప్రారంభించిన తొలిరోజు బుధవారం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు టీడీపీకి చెందిన 20మంది మంత్రులూ పాల్గొన్నారు. వీరితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేల్లో 80 శాతం మంది తొలి అడుగులో భాగస్వాములయ్యారు.

**పక్కాగా పర్యవేక్షణ!**


తొలి అడుగు కార్యక్రమం విషయంలో చంద్రబాబు చాలా నిక్కచ్చిగా ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎలా చేపట్టాలనే విషయాన్ని పార్టీ శ్రేణులకు వివరించేందుకు జూన్ 29న పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు. తనతో మొదలు గ్రామస్థాయిలోని కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ నెలరోజుల పాటు ప్రజలతోనే ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారని లేకుంటే టాటా చెప్పేస్తారని, అందుకే నెలరోజుల పాటు ప్రతి ఒక్కరూ జనంతో మమేకమవ్వాలని ఆదేశించారు. కార్యక్రమం ప్రారంభమైన బుధవారం (జూలై 2) నుంచి ఏ రోజుకా రోజు ఎవరు, ఎక్కడ తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారో నివేదికలు తెప్పించుకుంటున్నారు. కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలు తానా సభలకు వెళ్లడంతో వారు మినహా మిగిలిన వారంతా తొలిఅడుగులో పాల్గొనాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. తానా సభలు 5వ తేదీతో ముగియనుండటంతో వెనువెంటనే వారు కూడా రాష్ట్రానికి వచ్చి తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనాలని ఇప్పటికే సమాచారం పంపారు. మంత్రులు, ఎమ్మెల్యేలను అత్యవసరమైతే తప్ప పార్టీ కార్యాలయానికి కూడా రావద్దని తెలిపారు. మంత్రులకు శాఖాపరమైన సమీక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. వీటన్నిటి ద్వారా తొలి అడుగు విషయంలో తాను చాలా నిక్కచ్చిగా ఉన్నానన్న సంకేతాలను చంద్రబాబు పార్టీ శ్రేణులకు పంపుతున్నారు.

# బాలినేని ప్లాన్ ఏంటీ



**ఒంగోలు :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిపోయారు. అయితే తనకు పట్టున్న ఒంగోలు కార్పొరేషన్ కు చెందిన కార్పొరేటర్లను అయితే తనతో పాటు జనసేనలోకి తీసుకు వచ్చారు. అయితే మరికొందరు కీలక నేతలను పార్టీలోకి తీసుకు రావాలన్న ఆయన ఆలోచన మాత్రం కార్యరూపం దాల్చడం లేదని తెలిసింది. కానీ బాలినేని ఆలోచన వేరే విధంగా ఉందని అంటున్నారు. అందుకోసమే ఆయన మౌనంగా ఉన్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసులు రెడ్డి జనసేనలోనే ఉండి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. బాలినేని శ్రీనివాసులు రెడ్డి తిరిగి వైసీపీలో చేరేందుకు మాత్రం సుముఖంగా లేరు జనసేనలోనే ఉండి తిరిగి ఒంగోలు నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారట. బాలినేని శ్రీనివాసులు రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పటి నుంచే ప్రకాశం జిల్లాను తన చెప్పు చేతల్లో పెట్టుకుని ఉన్నారు. నాడు పీసీసీ చీఫ్ గా, తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సమీప బంధువు కావడంతో ఆయన చెప్పిందే మాట.. చేసిందే శాసనం అన్నట్లు ఉండేది. నాటి నుంచి 2019 ఎన్నికల వరకూ బాలినేని శ్రీనివాసులు రెడ్డి చెప్పిన వారికే టిక్కెట్లు దక్కేవి. అందుకే బాలినేని అందరు నేతలతో టచ్ లో ఉంటారు. వారు కూడా బాలినేని ప్రాపకం కోసం పాకులాడేవారు. అలాంటిది 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత బాలినేని వైసీపీకి రాజీనామా చేయడం, తర్వాత జనసేనలో చేరిపోవడం ఆశ్చర్యానికి గురి చేశాయి.. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుంది. ప్రస్తుతం ఉన్న రిజర్వ్ డ్ నియోజకవర్గాలు జనరల్ కు మారే అవకాశముంది. ప్రస్తుతం ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల జనార్ధన్ కు బాలినేని శ్రీనివాసులు రెడ్డికి మధ్య పొసగడం లేదు. బాలినేనిని దామచర్ల శత్రువుగానే చూస్తారు. ప్రత్యర్థిగానే పరిగణిస్తానని దామచర్లజనార్ధన్ ఓపెన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. జనసేనలో ఉన్న కీలక నేతలు కూడా దామచర్ల జనార్ధన్ వెంట ఉన్నారు. దామచర్ల జనార్ధన్ సొంత ఊరు కొండపి నియోజకవర్గంలో ఉంది. కొండపి ప్రస్తుతం రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంది. అక్కడ మంత్రి స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గంలో దామచర్ల కుటుంబానికి మంచిపట్టుంది.నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కొండపి జనరల్ కేటగిరీగా మారితే దామచర్ల జనార్ధన్ ను తెలుగుదేశం పార్టీ అక్కడకు పంపే అవకాశముంది. దామచర్ల జనార్ధన్ కూడా తనకు ఒంగోలు కంటే కొండపి నియోజకవర్గం సేఫ్ అని ఖచ్చితంగా భావిస్తారని బాలినేని లెక్కలు వేసుకుంటున్నారు. అప్పుడు తాను ఒంగోలు నియోజకవర్గం నుంచి జనసేన నుంచి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తానని బాలినేని శ్రీనివాసులు రెడ్డి భావిస్తున్నారు. అందుకే ప్రస్తుతానికి సైలెంట్ గాఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాన్ నుంచి సంకేతాలు రావడంతో ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ఒంగోలుకు అప్పుడప్పుడు వచ్చి తన అనుచరులను కలసి చర్చించి వెళుతున్నారు.

# సిద్ధార్ధ కౌశల్ రాజీనామా వెనుక



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ సిద్ధార్థ్ కౌశల్ స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేశారు. యువ ఐపీఎస్ అధికారి అని కౌశల్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేయడంతో వైసీపీ నేతలు ప్రభుత్వ వేధింపుల కారణంగానే రాజీనామా చేస్తున్నట్లుగా ప్రచారం ప్రారంభించారు. దీంతో సిద్దర్థ కౌశల్ ఓ లేఖ విడుదల చేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ చేయాలనే తన నిర్ణయం వ్యక్తిగత కారణాలు, దీర్ఘకాలిక లక్ష్యాలు, అలాగే కుటుంబ ప్రాధాన్యతల కారణంగా వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నాననిప్రకటించారు. వేధింపులు లేదా ఇతర బలవంతం కారణంగా తన రాజీనామా జరిగిందనే ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు, అలాంటి వాదనలను “నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి” అని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్థ కౌశల్ తన సర్వీసు విషయంలో సంతృప్తిగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తన పదవీకాలాన్ని తన జీవితంలో “అత్యంత సంతృప్తికరమైన , సుసంపన్నమైన ప్రయాణం” అని పేర్కొన్నారు. సిద్ధార్థ కౌశల్ 2000 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సర్వీసులో కేవలం పదిహేనేళ్లు మాత్రమే అయ్యాయి. కృష్ణ, ప్రకాశం వంటి పలు జిల్లాల్లో ఎస్పీగా పని చేస్తున్నారు. ప్రస్తుతం డీజీపీ ఆఫీసులో అడ్మిన్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఆయనకు పోస్టింగులు దక్కాయి. ఆయనపై ఎలాంటి విచారణలు జరగడలేదు. ఆరోపణలు కూడా లేవు. టీడీపీ నేతలు కూడా ఆయనపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. అయితే వైఎస్ఆర్‌సీపీ హయాంలో పలువురు ఐపీఎస్ అధికారులు నిబంధనలను అతిక్రమించి.. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టారని,అలాంటి వారిని వదిలేది లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. ఏడాది నుంచి చాలా మంది ఐపీఎస్‌లకు పోస్టింగులు దక్కలేదు. ఇంటలిజెన్స్ చీఫ్ గా పని చేసిన సీతారామాంజనేయులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. సినీ నటి జత్వానీ కేసులో పలువురు ఐపీఎస్‌లు జైలుకు వెళ్లాల్సి ఉండగా.. ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో వారు ప్రస్తుతానికి బయటే ఉన్నారు. అయితే వారికి పోస్టింగులు లభించలేదు. ఇలాంటి వారి జాబితాలో సిద్ధార్థ కౌశల్ ఎప్పుడూ లేరు. ఐపీఎస్ గా ఆంధ్రప్రదేశ్ లో పని చేయడం కన్నా.. ఢిల్లీలో కుటుంబంతో ఉండాలని.. ఆయన కుటుంబం ఒత్తిడి చేసినట్లుగా చెబుతున్నారు. కార్పొరేట్ సంస్థలో మంచి పోస్టింగ్ లభించడంతో ఆయన వీఆర్ఎస్ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు, జూనియర్లకు, మరియు తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు. తమ మద్దతుతోనే తాను ఈ స్థితికి చేరినట్టు పేర్కొన్నారు.ముందుకు సాగుతున్న తాను, సమాజానికి కొత్త రీతుల్లో సేవ చేయాలని, కృతజ్ఞత, స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తన సంకల్పాన్ని తెలియజేశారు. సిద్ధార్థ కౌశల్ దాదాపు నెల రోజులుగా విధులకు హాజరుకావడం లేదు. గతంలో కృష్ణా, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల్లో ఎస్పీగా ఆయన కీలక బాధ్యుతలు నిర్వర్తించారు. వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించిన తరువాత ఢిల్లీలో కార్పొరేట్ కంపెనీలో చేరాలని భావిస్తున్నట్టు టాక్.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయ్‌భాస్కర్‌రెడ్డి



**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాశం జిల్లాకు చెందిన చిట్యాల విజయ భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గీతం విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విజయ భాస్కర్ రెడ్డి బెంగళూరులో 2010వ సంవత్సరంలో వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం స్థాపించారు. ఈ ఫోరం ఆధ్వర్యంలో బెంగళూరు, పూణే నగరాల్లో ఐటి ఉద్యోగులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పలు సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించారు. ప్రతిష్టాత్మక పులివెందుల, కడప ఉపఎన్నికల్లో ఫోరం టీం సభ్యులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. పార్టీ పెట్టక ముందు వైఎస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్రలో చురుకుగా పాల్గొన్నారు. అప్పటి నుంచి తాను తన ఉద్యోగ, వ్యాపార బాధ్యతలను నిర్వహిస్తూ తాను ఎంతగానో ఆదర్శంగా తీసుకుని ప్రేరణ పొందిన నాయకుడు వైఎస్ జగన్‌తో సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందిస్తూ వస్తున్నారు. అలానే ఇటీవల తన తాత పేరు మీద ఒక ట్రస్ట్ నెలకొల్పి పలువురు బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. తన మండల పరిధిలోని అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తెలంగాణా రాష్ట్రంలో తాను ఎన్నో ఏళ్లుగా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలకు గాను ఇటీవల ప్రతిష్టాత్మక సౌత్ ఇండియా సిఎస్ఆర్ అవార్డు అందుకున్నారు. చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషి, వృత్తిపరమైన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీకి చెందిన కీలకమైన రాష్ట్ర ఐటి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా చిట్యాల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎంతగానో అభిమానించే పార్టీ అధినాయకులు జగన్ అన్న నాయకత్వంలో కీలకంగా పనిచేసే అవకాశం రావడం చాలా అదృష్టం అని తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను రాష్ట్ర విభాగ అధ్యక్షులు, అన్ని స్థాయిలలోని కమిటీ సభ్యులతో కలిసి సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, ముంబయి, పూణే లాంటి వివిధ నగరాల్లో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐటి, ఇతర నిపుణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యున్నతికి తన వంతుగా శక్తి వంచనలేకుండా అంకిత భావంతో కృషి చేస్తానని తెలియజేశారు. వైఎస్సార్ స్ఫూర్తిని, ఆశయాలను అనుసరిస్తూ ఈ బృహత్తర బాధ్యతలను అప్పగించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

## ప్రజల ఆనందాన్ని చూడు జగన్ రెడ్డీ!

-డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి

చంద్రబాబు చల్లని పాలనలో పెన్షన్ రూ.4 వేలకు పెంచడం తమకు చాలా ఉపయోగ కరంగా ఉందని చెబుతున్న ప్రజల ఆనందాన్ని చూసైనా జగన్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హర్షం వ్యక్తం చేశారు. అరాచక వాది జగన్ రెడ్డిని ఓడించి, తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీలతో కలిసిన ఎన్డీయే కూటమి ప్రజా ప్రభుత్వం పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని ఈరోజు 18వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లక్కమనేని మధుబాబు మరియు 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్‌లు ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి, ఏడాది పాలన లో ప్రభుత్వం చేసిన ప్రజోపయోగ కార్యక్రమాల వివరాలను వివరించారు. పెద్ద కొడుకులా తమను ఆదుకుంటున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు మరియు బొజ్జల సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలంతా తమ ఆనందాన్ని పంచుకున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ ఇంటివద్దకే తెచ్చి ఇస్తున్నారని, గతంలో ఎవరూ మావద్దకు వచ్చి మమ్మల్ని ఇలా పట్టించుకోలేదు అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, డా.యం. ఉమేష్ రావు, షేక్ మహబూబ్ బాషా, మునిరాజా యాదవ్, సయ్యద్ చాంద్ బాషా, గాజుల భగత్, వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, మహమ్మద్, బి.గిరిధర్, నూర్, భార్గవ్, రియాజ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం

**సీతానగరం:** తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం పంప్‌హౌస్ మోటార్లను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆన్ చేశారు. అనంతరం గోదావరికి మంత్రి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. “2014-19 మధ్య తెదేపా హయాంలో జలవనరుల శాఖ కింద రూ.70వేల కోట్లు ఖర్చు చేశాం. పూర్తికాదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం. 2027 నాటికి ప్రాజెక్టు పూర్తిచేసేలా పనులు కొనసాగుతున్నాయి. వరదల్లోనూ పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం” అని మంత్రి తెలిపారు.

**18 మండలాలకు చేరనున్న గోదావరి జలాలు**

పురుషోత్తపట్నం నుంచి విడుదలైన గోదావరి జలాలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 18 మండలాలకు చేరనున్నాయి. సుమారు లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందనుంది.

## నిఘా నీడలో ఎమ్మెల్యేలు

-మొదటిపేజీ తరువాయి

నివేదికలు తెప్పించుకునే అవకాశముంది. ఎమ్మెల్యేలు స్వయంగా ఇంటికి వెళుతున్నారా? లేక తమ అనుచరులును పంపుతున్నారా? అన్న దానిపై కూడా నివేదికలు ఎప్పటికప్పుడు కేంద్ర పార్టీ నుంచి నివేదికలు తెప్పించుకునే అవకాశాలున్నాయి. చంద్రబాబు పార్టీ పరమైన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేస్తే సహించకూడదని నిర్ణయించుకున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండని వారిని వదులుకునేందుకు కూడా సిద్ధమని చెబుతున్నారు. ఇప్పటికి ఏడాదే అయింది కాబట్టి.. హెచ్చరికలు జారీ చేస్తున్నారని.. సీరియస్ గా తీసుకోని వారి విషయంలో.. తర్వాత ఎంత ఒత్తిడి చేసినా ప్రయోజనం ఉండదని అంటున్నారు.

## కూటమిలో కుదుపు తప్పదా

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారని అర్థమవుతుంది. తమను అస్సలు పరిగణనలోకి తీసుకోవడం లేదని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని గట్టిగా విశ్వసిస్తున్నట్లుంది. కూటమి ధర్మాన్ని సక్రమంగా పాటించలేదన్న అభిప్రాయం ఎక్కువ మందిలో వ్యక్తమవుతుంది. బీజేపీ నేతలు అసహనం బహిరంగ వేదికలపైన కూడా వినిపిస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భర్తీ అయిన నామినేటెడ్ పదవుల విషయంలోనూ బీజేపీకి అన్యాయం జరుగుతుందని, అదేమంటే తమను తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పార్టీగా టీడీపీ పరిగణించడం ప్రధాన కారణంగా కమలం పార్టీ నేతలు చూస్తున్నారు.

# విలీనం పేరుతో పేదలకు విద్య దూరం చేస్తున్న పాలకులు






**కనిగిరి స్వర్ణ సాగరం జులై 03**

పాఠశాలల విలీన కార్యక్రమంలో పేద విద్యార్థుల చదువులకు ఫుల్ స్టాప్ పెట్టే విధంగా ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. హనుమంతునిపాడు మండలంలో చిన్న ముప్పలపాడు మరియు మంగంపల్లి గ్రామాలలో ర్యాలీ పాఠశాలల ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముప్పలపాడు దళితవాడ నుండి ఒకటి నుండి మూడు తరగతుల వరకు ముప్పల్లా పాడు హైస్కూల్ విలీనం చేయడం వలన రెండు కిలోమీటర్ల పైన రోజువారి నడిచి పోవాల్సి వస్తుంది 20 మీటర్ల లోతులో ఉన్న వాగును ఎక్కి దిగి దాటి పోవాల్సి వస్తుందని రోజువారి స్కూలుకు పోయే పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీస ప్రమాణాలు పాటించకుండా గుడ్డిగా స్కూల్ వీలైన కార్యక్రమం చేపట్టారని విమర్శించారు మంగంపల్లి గ్రామం లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు రోజువారి కోతులు పెడతా అడవి జంతువులు విససర్పాలు సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని చెరువు కట్ట పైన రెండు కిలోమీటర్లు పై వరకు స్కూలుకు నడుచుకోవడం రానోపాను ప్రతి రోజు నాలుగు కిలోమీటర్లు నడవడం మూడో తరగతి చదివే విద్యార్థి సాధ్యమని ప్రశ్నించారు.స్కూల్ బ్యాగులు మోయలేకనే ఇబ్బంది పడుతుంటే కిలోమీటర్ల కొద్ది నడిపిస్తూ చివరికి ఈ చదువులు మాకొద్దు అనిపించే విధంగా చేయడం కొరకు దళితులు బిడ్డలు చదువుకోకుండా పరోక్షంగా అడ్డుకునేటువంటి కార్యక్రమం తీసుకున్నారని ఇది క్షమించడానికి నేరం అన్నారు నేటి విద్యార్థు రేపటి భావి భారత పౌరులుగా చెప్పే ప్రభుత్వాలు నేటి విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసి కార్పొరేట్ వ్యవస్థకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వ్యవస్థను నాశనం చేయటానికి పూనుకోవడం తగదన్నారు తల్లికి వందనం డబ్బులు ఇస్తూ ఉన్న పాఠశాలను విచ్చేయడం ద్వారా పరోక్షంగా ప్రవేట్ స్కూల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు ఉన్నతాధికారులతోటి విచారణ జరిపి విలీనం నిలుపుదల చేస్తూ ఎక్కడకు స్కూల్లు అక్కడే యధావిధిగా తరగతులు నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంతారావు మార్కు దావీదు అశోక్ జకరయ్య ప్రభాకర్ బాలయ్య పురుషోత్తం గరటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ ల సమస్యలు పరిష్కారానికి కృషి







## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి స్వర్ణసాగరం జులై 03**

మెకానిక్ డే సందర్భంగా బైక్ మెకానికులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మెకానిక్ షెడ్ ల కోసం స్థలం కేటాయించాలని మెకానిక్ లు ఎమ్మెల్యేని కోరారు.కనిగిరి లోని ఆటోనగర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంతున్నామని అక్కడ స్థలం అందుబాటులో ఉంటే మెకానిక్ షెడ్లను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మన వెంకటగిరి-మన MLA కురుగొండ్ల





**వెంకటగిరి స్వర్ణసాగరం జూలై 3**

వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణములోని 1వ వార్డ్, బంగారుపేట నందు ప్రారంభించిన శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ NDA కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్లఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడిసూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న కురుగొండ్ల రామకృష్ణఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, tnsf కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారథి సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై 14 గ్రామాలు ఉభయదారుల తో సమీక్ష సమావేశం



## ఆలయ ఈవో పెంచల కిషోర్

**కాణిపాకం, జులై 3 స్వర్ణసాగరం**

శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై 14 గ్రామాల ఉదయదారుల తో సమీక్షా సమావేశం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై 14 గ్రామాల ఉదయదారుల తో సమీక్ష సమావేశం6.7.2025. వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకి శ్రీ మణికంఠేశ్వర స్వామి దేవాలయం నందు సమావేశం ఏర్పాటు చేయుట జరుగుతుంది, కావున పరిపాలన విభాగం, ఇంజనీరింగ్ విభాగం మరియు, ఆలయ సిబ్బందికి తెలియజేయడమేమనగా శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించు విషయంపై చర్చించుటకు గాను శ్రీ మణికంఠేశ్వర స్వామి దేవాలయం నందు ఆరవ తేదీ. ఏడో నెల .2025 సంవత్సరం , ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాల్సిందిగా కోరడమైనదని కాణిపాకం ఆలయ కార్య నిర్వహణ అధికారి పెంచల కిషోర్ తెలియజేశారు.

# మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్ తేదీ: 2025 జూలై 03**





స్థలం: శ్రీకాళహస్తి పట్టణం నిర్వాహకులు: మెకానిక్ యూనియన్ప్రపంచ మెకానిక్ దినోత్సవాన్ని పురస్క రించుకొని శ్రీకాళహస్తి పట్ట ణంలో మెకానిక్ యూని యన్ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించబడింది. పట్టణం లోని ప్రధాన వీధుల గుండా ఈ ర్యాలీ సాగింది. వివిధ రకాల వాహనాల మరమ్మ తులు చేసే పెద్ద సంఖ్యలో మెకానిక్‌లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మెకానిక్‌ల సేవలను గుర్తించి, సత్కరించే ఉద్దేశంతో ఈ ర్యాలీని నిర్వహించారు.

**ముఖ్య అతిథి:** శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిశాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేసి, ర్యాలీలో పాల్గొన్నారు. మెకానిక్‌ల కృషిని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. మెకానిక్‌లకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఉందని, వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున మెకానిక్‌ల సంక్షేమానికి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఇతర పాల్గొన్నవారు: మెకానిక్ యూనియన్ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## జులై 6న బాలల విజ్ఞాన కేంద్రం ప్రారంభం..





**కనిగిరి స్వర్ణ సాగరం జులై 03**

కాకి పిచ్చుక స్కూల్ వారి బాలల విజ్ఞాన కేంద్రం జులై 6న ఐడియల్ కంప్యూటర్ నందు ప్రారంభమవుతుందని సంస్థ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.బాలల విజ్ఞాన కేంద్రం అనేది పిల్లలు దైవత్వాన్ని కనుగొని వ్యక్తపరచడానికి ఒక వేదిక. పిల్లలు వారి సాంస్కృతిక మూలాలను అభినందించడానికి మరియు నైతిక విలువలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది.ఇక్కడ ఆటలు యోగ, నీతి కథలు, కళలు మరియు చేతి పనుల ద్వారా నేర్పించడం జరుగుతుంది. విద్యార్థులకు వారానికి ఒకసారి ఆదివారం మరియు సెలవు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిక్షణను ఇస్తారు.ఈ శిక్షణకు అర్హత 1వ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులు.ఈ శిక్షణ జులై నుంచి ఏప్రిల్ వరకు నిర్వహిస్తారు. శిక్షణాంతరం ప్రతి విద్యార్థికి గవర్నమెంట్ సర్టిఫికెట్ అందజేస్తారు.

# మాసిపోగు వారి పుష్పాలంకరణ వేడుకల్లో హాజరైన ఇంచార్జి దద్దాల





**కనిగిరి స్వర్ణ సాగరం జులై 03**

కనిగిరి మండలం చాకిరాల పంచాయతీ భూతంవారిపల్లి గ్రామానికి చెందిన మాసిపోగు సునీల్ – భారతి కుమార్తె మాసిపోగు సమీర పుష్పాలంకరణ వేడుకలో వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వాదించ్చారు.ఈ కార్యక్రమంలో సూరసాని మోహన్ రెడ్డి,బాపట్ల కొండలరావు,ఒంటిపెంట కృష్ణారెడ్డి,నాలి వెంకటేశ్వర్లు, మల్లెల యాకోబు,దంతులూరి వెంకటయ్య,తాతపూడి సురేష్ ,తాతపూడి నాని,యనుముల గోవింద్ రెడ్డి,మాసిపోగు సాల్మన్,మాసిపోగు నితిన్,మాసిపోగు విజయ్,గురజాల దొరబాబు, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్. వి అంజరయ



**కాణిపాకం ,జులై 2 స్వర్ణసాగరం**

గణనాధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్. వి. అంజరయ.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వి అంజరయ , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం డీ.ఈ.వో సాగర్ బాబు , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల డి.టి మహేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకం




## కార్యక్రమానికి పట్టువస్త్రాలు సమర్పించిన సుచిత్ర కన్నయ్య నాయుడు

ఐరాల జులై 3: స్వర్ణ సాగరం

ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకం కార్యక్రమానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు. గురువారం చిత్తూరు రూరల్ కుర్చీవేడు గ్రామంలో ఘనంగా ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమానికి ఐరాల జడ్పిటిసి వి సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులు పాల్గొని కార్యక్రమానికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ద్రౌపతి ధర్మరాజుల పట్టాభిషేకాన్ని తిలకించారు.

# స్వర్ణాంధ్ర @ 2047 సమీక్ష సమావేశం మరియు ట్యాబ్ ల పంపిణీ - శ్రీకాళహస్తి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్





ముఖ్యాంశాలు: తేదీ: జూలై 03, 2025 స్థలం: శ్రీకాళహస్తి పట్టణం, పంచాయతీరాజ్ అతిథి గృహము కార్యక్రమం: స్వర్ణాంధ్ర ఏ 2047 యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం % యాంప్‌బీ ఆర్పీలకు ట్యాబ్ ల పంపిణీ ముఖ్య అతిథి: శ్రీకాళహస్తి శాసనస భ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నవారు: నియోజకవర్గ అధికారులు, మున్సిపల్ చైర్మన్, కమిషనర్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులుసమావేశ వివరాలు:జూలై 03, 2025 న శ్రీకాళహస్తి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో స్వర్ణాంధ్ర ఏ 2047 యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం నిర్వహించబడింది. శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతను సాకారం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ విద్య, వైద్యం, రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ట్యాబ్ ల పంపిణీ:సమావేశం అనంతరం, శ్రీ కాళహస్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పీలకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ట్యాబ్ లను పంపిణీ చేశారు.

ట్యాబ్ ల పంపిణీ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆర్పీల సేవలకు ఉపయోగించుకునే అవకాశం కల్పించామని ఎమ్మెల్యే అన్నారు.

# 15 కోట్లతో డోర్నకల్ లో అభివృద్ధి పనులు



## పదో వార్డ్ అభివృద్ధి పనులకు కోటి రూపాయలు

## పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాబా

స్వర్ణసాగరం డోర్నకల్ జులై 03

డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్,సహకారంతో ప్రజా ప్రభుత్వం డోర్నకల్ పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు నిధులను కేటాయించినట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, తెలిపారు. గురువారం కాంగ్రెస్ నాయకులు,మున్సిపాలిటీ అధికారులు కలిసి పలు వార్డుల ను సందర్శించి సైడ్ డ్రైనేజీలు సిసి రోడ్ల అవసరమైన ప్రదేశాలను గుర్తించారు.ఈ సందర్భంగా ఖాదర్ బాబా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో డోర్నకల్ మున్సిపాలిటీ ఎలాంటి అబివృద్ధి చెందలేదని తెలిపారు.. ముఖ్యంగా పట్టణంలో సైడ్ డ్రైనేజ్ అస్తవ్యస్తంగా మారిందన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నారా వ్యవధిలో డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, సహకారంతో డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.. సైడ్ డ్రైనేజీ సమస్య తలెత్తకుండా పూర్తిగా నిర్మాణం చేపడతామని చెప్పారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్,నాయకులు మాధ శ్రీనివాస్,రెడ్డబోయిన శంకర్, ఎండి ఫరీద్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు

# మహాలక్ష్మి నగర్ లో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 3

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి నగర్ లో గురువారం జరుగునున్న తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి షామి యానా సిద్ధం చేస్తూ విద్యుత్ షాక్ తగలడంతో కందుకూరి మునీశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు, భార్య ఉన్నారు.మహాలక్ష్మి నగర్ లో విద్యుత్తు లైను ప్రమాద భరితంగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు.ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్తు లైన్ లను మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదపరితంగా ఉన్న విద్యుత్ లైన్ ల కారణంగా ఓ వ్యక్తి అన్యాయంగా మృతి చెందాడని గ్రామస్తులు అంటున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్... టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్






## ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు

## కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

కుప్పం నియోజకవర్గంలోఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు–ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. " పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే.

నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ–నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.

టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి

"ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5–6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పర్యవేక్షణా లోపమే...సీపీఎం



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. గురువారం ఉదయం జెర్రి పడిన ఉప్మా తిని అస్వస్థకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉమెన్స్ హాస్టల్ ఇంటర్ విద్యార్థినులను సీపీఎం నేతలు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెనూని మార్చిందే కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు. పది రోజుల కిందట బీసీ బాలుర హాస్టల్లో విషాహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారనీ, నాలుగు రోజుల కిందట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉడకని వెజిటబుల్ బిర్యానీ తినలేక విద్యార్థులు అర్థాకలితో అలమటించిన సంఘటనలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండింటిని మరువకనే మరో బీసీ హాస్టల్లో జెర్రీ పడిన ఉప్మాను విద్యార్థినులకు అందజేయడం దురదృష్టకరమన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టలన్నిటినీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, జరుగుతున్న సంఘటనలకు ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు తుడా చైర్మన్ కు ఫిర్యాదు



నాగలాపురం -స్వర్ణ సాగరం,జూలై 03:

తిరుపతి తుడ చైర్మన్ డాలర్.దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాగలాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ నాగలాపురం నుండి వయ టి.పి.కోట మీదగా చిన్నపాందురు సత్యవేడు వరకు నూతన తారు రోడ్డును నిర్మించాలని,ఈ మార్గం ద్వారా శ్రీ సిటీకి వెళ్ళవలసిన సిబ్బందిలు చాలా అవస్థలు పడుకున్నారని,ఈ చుట్టుపక్క గ్రామాలు దాదాపుగా 30 గ్రామాల వరకు ఉన్నాయని,ప్రజల బాధలను అర్థం చేసుకొని తుడా నిధులతో రోడ్డుని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగలాపురం మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ శెట్టి,ప్రసాద్ రాజు,యచంద్ర నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్, జానకాపురం మాజీ సర్పంచ్ షణ్ముగం, ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజు,చంద్రరాజు,నెల్సన్ మండేలా,సుబ్రహ్మణ్యం,రమేష్ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి బీసీ బాలికల హాస్టల్‌లో విషాహార ఘటన





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ముఖ్యాంశాలు: స్థలం: శ్రీకాళహస్తి, తెలుగు గంగ కాలనీ, బీసీ బాలికల హాస్టల్ తేదీ: జూలై 03, 2025 ఘటన: కలుషిత ఉప్మా తిని విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం. ఉప్మాలో జెర్రీ ఉన్నట్లు గుర్తించారు. బాధితులు: ముగ్గురు విద్యార్థినులు చికిత్స: శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హాస్టల్ వార్డెన్: నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేయబడ్డారు.

రాజకీయ నాయకుల పరామర్శ: కాంగ్రెస్ పార్టీ: కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి బాధితులను పరామర్శించారు. జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు, చరణ్, సారధి తదితరులు కూడా పాల్గొన్నారు. అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఎం: సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ తదితరులు బాధితులను పరామర్శించి, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మెనూ మార్చినా అధికారుల తీరు మారలేదని, పది రోజుల క్రితం బీసీ బాలుర హాస్టల్‌లో, నాలుగు రోజుల క్రితం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ఈ ఘటనపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యత మెరుగుపరచాలని కోరారు.

అదనపు సమాచారం:

గత కొద్ది రోజుల్లో శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ హాస్టళ్లలో ఇది రెండవ ఫుడ్ పాయిజన్ ఘటన. ఈ ఘటనలు హాస్టళ్లలో ఆహార భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం మరియు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకటగిరి వాసికి అలెన్కో వారి ఆధ్వర్యంలో బ్యాటరీ సైకిల్ పంపిణీ



వెంకటగిరి జూలై:3, స్వర్ణసాగరం

స్థానిక వెంకటగిరి పరిసర ప్రాంతానికి చెందిన గంగాధర్ అనే దివ్యాంగునకు కేంద్ర ప్రభుత్వ సహకార సంస్థ అయిన అల్మకో(ALMCO) కంపెనీ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఈరోజు ఆ సంస్థ ఏర్పాటు చేసిన దివ్యాంగులు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంల కేంద్ర సామాజిక మరియు న్యాయ, సాధికారిత మంత్రి రాందాస్ అత్వేల్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా గంగాధర్ బ్యాటరీ సైకిల్ను అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు రాష్ట్ర దివ్యాంగ నాయకులు ఏ మురళి రాష్ట్ర దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు మురళి గౌడ్ మరి మస్తాన్ భాయ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు అధ్యక్షులు జడపల్లి మురళి గౌడ్ మాట్లాడుతూ క్రింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడవలేని దివ్యాంగులకు ఇలాంటి బ్యాటరీ వెహికల్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని మా సేవా సమితి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని సందర్భంగా వారు తెలిపారు

# తోట మహేష్ కుటుంబానికి 20000 ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు



వెంకటగిరి, జూలై 3, స్వర్ణసాగరం

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం మూడో వార్డుకు చెందిన తోట మహేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలుసుకొని వాళ్ల కుటుంబ సభ్యుల్ని పరామర్శించి 20000 ఆర్థిక సహాయం అందించినవెంకటగిరి జనసేన నాయకులు ఈ సందర్భంగా వెంకటగిరి జన సేన పట్టణ అధ్యక్షులు అనిల్ రామారావు మాట్లాడుతూతోట మహేష్ కుటుంబానికి జనసేన నాయకులు అండగా ఉంటామని తెలియజేశారు .ఆ కుటుంబాన్ని భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పష్టం చేశారు . అతివేగంగా వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే అతివేగం తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవ రాజేష్, జనసేన జిల్లా కార్యదర్శి చామండి రాధమ్మ, పట్టణ నాయకులు అమ్మని ధర్మతేజ, ఎద్దు రామ్మోహన్, కేశం శెట్టి వెంకటేశ్వరరావు, నాలుగో వార్డ్ జనసేన ఇంచార్జ్ తిరుమలేష్, మూడో వార్డ్ నాయకులు కుమార్, వీర మహిళ ఉష ,లత, నీటి సంఘం డైరెక్టర్ శీను తదితరులు పాల్గొన్నారు

# ఏడాదిలోని సుపరిపాలన సీఎం చంద్రబాబుకే సాధ్యం

## పార్టీ అధ్యక్షుడు గంధమనేని జై శంకర్ నాయుడు

శ్రీ రంగరాజపురం :స్వర్ణ సాగరం: (జూలై 3)





కాలంలోని సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను సుపరి చితంగా అమలుపంచడం సాధ్యమైందని పార్టీ అధ్యక్షుడు గంధం నేని జయశంకర్ నాయుడు తెలిపారు.ఎస్ ఆర్ పురం మండలం ముదికుప్పం పంచాయతీలో సుపరిపాలన పై ప్రచార కార్యక్రమం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరమైన సందర్భంగా ముదికుప్పం పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు రాజశేఖర్ నాయుడు, పైనేని మురళి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, మాజీ ఎంపిటిసి వేమన నాయుడు ,బాలాజీ నాయుడు,నిరంజన్ రెడ్డి, హేమాద్రి యాదవ్, కుప్పయ్య,వెంకటాచలం, నాగరాజు, గజేంద్ర, మునిరత్నం రెడ్డి,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం



రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 03

అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరిట నేటి నుంచీ జిల్లావ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా నేతలు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం వేణుగోపాలపురం లో నేటి నుండి ఇంటింటి ప్రచారం చేపట్టిన తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మరియు తెదేపా నాయకులు కి ఆత్మీయ స్వాగతం పలికిన గ్రామస్థులు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన మంచిని వివరించిన తెలుగుదేశం నాయకులు. గడచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇప్పటికే సామాజిక పెన్షన్లను ఏకకాలంలో పెంచిన ఘనత టిడిపి కే అన్నారు. ఇటీవల తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించి ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే వారికి డబ్బును జమ చేసిన ఘనత తెలుగుదేశంకు చెందుతుంది అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నారని, మరమ్మతులు, అభివృద్ధి.. గోకులం షెడ్ల నిర్మాణం, మామిడి రైతులకు సబ్సిడీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం,కన్నా రెడ్డి, జగదీష్, దేవల రమణ, కొరియర్ రవి, జయ, సి. టీ సుబ్రహ్మణ్యం, శివయ్య నాయుడు, రాజేష్, దినేష్ సుధ, హమీద, బాబు, మేరీ, నెల్లూరు సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదనపు ధర ఇచ్చిన ప్రభుత్వానికి మామిడి రైతుల ధన్యవాదాలు





## ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు పల్ప్ పరిశ్రమలతో ముఖ్యమంత్రి సమావేశం

శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కుప్పంలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్ , పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపు నుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని ఈ సమావేశంలో అధికారులు సీఎంకు వివరించారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసమే 3–4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్ , ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని , యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎం కు తెలియచేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపు పై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6–12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మద్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి

మామిడి పంటలో ఎరువులు పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అంతా నేచురల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమశిక్షణతో ఎరువులు , పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెస్టింగ్ , ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగినట్టుగా రైతుల నుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు.

# శ్రీకాళహస్తి పట్టణంలో సుపరిపాలన దిశగా కీలక అడుగు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్





ప్రదేశం: శ్రీకాళహస్తి పట్టణం, 32వ వార్డు

కార్యక్రమం: “సుపరిపాలనలో – తొలి అడుగు” ముఖ్య అతిథి: శాసనసభ్యులు శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డిశ్రీకాళహస్తి పట్టణంలోని 32వ వార్డులో “సుపరిపాలనలో – తొలి అడుగు” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఆయనను దుశ్యాలతో సత్కరించి, పూలవర్షం కురిపించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే దుశ్యాలతో, పూలవర్షంతో ప్రజల ఘన స్వాగతంఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ సుధీర్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని, రౌడీయిజం తగ్గిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే మెరుగైన శాంతిభద్రతలు, తగ్గిన రౌడీయిజం పై ప్రజల సంతృప్తిఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజాప్రతినిధులు ప్రజలకు చేరువ కావడమే కాకుండా, వారి అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కూడా లభిస్తుంది. ప్రజల సహకారంతోనే సుపరిపాలన సాధ్యమవుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. శ్రీకాళహస్తి పట్టణ అభివృద్ధికి శాసన సభ్యులు శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారు చేస్తున్న కృషి ప్రశంసనీయం. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఇంటింటి కార్యక్రమాలు ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించే అవకాశం సుపరిపాలన, అభివృద్ధికి ప్రజల సహకారం కీలకం శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం





# ఈ భిన్న ప్రతిభావంతులకు కేంద్రం ఎన్నడూ చేయూతనందిస్తుంది





## -కేంద్రమంత్రి రాందాస్ అత్వాలే

## ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు

చిత్తూరు( శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం ( జూలై 3)



విభిన్న ప్రతిభావంతులకు కేంద్రం ఎన్నడు చేతననించడానికి సిద్ధంగా ఉందని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి రాందాస్ అత్వాలే, ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు తెలిపారు. గురువారం చిత్తూరు లోని పివికేఎన్ డిగ్రీ కళాశాల ఆవరణంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు, కృత్రిమ అవయవాల పరికరాల కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పరికరాలు అందిం చారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎంపీ జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జిల్లా అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజులు పెంచి జబర్దస్తుగా వసూలు చేస్తున్నా అడిగే నాథుడు లేడు





## బిఆర్ యస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 03

హుజుర్ నగర్ పట్టణ కేంద్రం నందు నిర్వహించిన బిఆర్ యస్ వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ యస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్,ఎండీ షోయబ్ మాట్లాడుతూస్కూల్ మొదలైన నాటి నుండి ప్రైవేటు స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక రకమైన జ్వరం పట్టుకుంటుంది.బడి ఫీజు ఎంతని వినాల్సి వస్తుందోనని వారికి నిద్ర పట్టదు.ప్రైవేటు బడులు తల్లిదండ్రులను పీడించి రకరకాల ఫీజుల పేరిట వసూలు చేస్తున్న డబ్బంతా పన్ను రహితమే.

ఇన్ని కట్టుదిట్ట చట్టాలున్నా ప్రైవేటు విద్యను ప్రభుత్వాలు గాలికొదిలేస్తున్నాయి.తాజాగా 20–50 శాతం ఫీజులు పెంచి జబర్దస్తుగా వసూలు చేస్తున్నా అడిగే నాథుడు లేడు.ప్రతి పాఠశాలలో విధిగా ఫీజుల నియంత్రణ కమిటీ వేసి అందులో ఐదుగురు పేరెంట్స్‌ని సభ్యులుగా నియమించాల్సి ఉంది.ఇదేదీ కార్యరూపం కాకుండానే యథావిధిగా ప్రైవేటు చదువు ప్రజలను నిలువు దోపిడీ చేస్తుంటే ఎలాంటి చర్యలకు ఉపక్రమించని విద్యా శాఖ చెడు చూడ కూడదని కండ్లు మూసుకున్నట్లుంది.పిల్లలు చదివేది రెండో,మూడో తరగతే అయినా మధ్యతరగతి జనాలకు స్కూల్ గేటు దాటాలంటే కాళ్లు వణుకుతాయి. అభివృది ,సంక్షేమం పేరిట రకరకాల పథకాలు వేస్తున్న సర్కారు ఈ ప్రయివేటు స్కూళ్ల దోపిడీని,ఇష్టారాజ్యాన్ని కట్టడి చేయడం తమ ఎజెండాలో లేని అంశంగానే భావిస్తోంది.పేరెంట్స్ సంఘాల ఒత్తిడికి ఓజీఓ వచ్చినా స్కూల్ యాజమాన్యం దాన్ని చూశారో లేదో అన్నట్లుగా ఉంటుంది.డీఈఓ,ఎంఈఓ లాంటి విద్యాధి కారులు వీటిని తప్పించుకొని తిరుగుతుంటారు.రాజకీయ పలుకుబడి గల 'ప్రైవేటు' పెద్దల ముందు వీరు మరుగుజ్జులవుతారని పేర్కొన్నారు దీని మీద వెంటనే చర్యలు తీసుకోకపోతే భారతరాష్ట్రసమితి విద్యార్థి విభాగం ఎన్ని ఉద్యమాలకు అయినా సిద్ధం అని పేర్కొన్నారు అదేవిదంగా తల్లిదండ్రుల ఆదేశాలమేరకు శ్రీ చైతన్యటెక్నొస్కూల్ నందు సుమారుగా 3 నుండి 5 లక్షలరూపాయల పుస్తకాలను ఎం ఈ ఓ ఆధ్వర్యంలో సిజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామ్ సైదులు సోషల్ మీడియా గందమాళ్ళ విరాంజనేయులు జనిగ వినయ్,రాజశేఖర్ రెడ్డి, జక్కుల వెంకటేష్,నందిపాటి అంబెద్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పురుగుమందు తాగి వివాహిత, యువతి ఆత్మహత్య



పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 3.

అనారోగ్యంతో బాధపడుతూ ఓయువతి, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న భర్త ఆరోగ్యం మెరుగు కాలేదని ఓ వివాహిత పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం పెళ్లకూరు మండలంలో చోటు చేసుకున్నది. స్థానికులు పోలీసుల సమాచారం మేరకు వివరాలు. మండలంలోని చెంబడిపాలెం గిరిజన కాలనీకి చెందిన సుభాషిని(16) అనే యువతి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఆసుపత్రుల చుట్టూ తిరిగిన ఆరోగ్యం మెరుగు కాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్సలు పొందుతూ యువతి మృతి చెందింది. అలాగే పునబాక తూర్పు కండ్రిగ గ్రామం, గిరిజన కాలనీకి చెందిన అమాస సాయి గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. భర్త ఆరోగ్యం కుదుటపడలేదని భార్య అమాస దర్గా(27) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. చికిత్సలు నిమిత్తం స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతూ దుర్గా మృతి చెందింది. మృతురాలికి కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న స్థానిక ఏఎస్ఐ రాఘవయ్య ఆయా గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించారు. ఈ మేరకు ఇరువురి కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## పీర్ల ఊరేగింపులో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 03

హుజూర్ నగర్ పట్టణంలో పీర్ల పండుగ ఏడో షరగత్ సందర్భంగా ముజావర్ షేక్ సైదా ఆధ్వర్యంలో పీర్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పీర్ల పూజలు చేయగా ముజావర్లు షేక్ సైదా మోయిన్ నాగుల్ మీరాలు వారికి పీర్లు పట్టించి దువా చేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ అనాదికాలంగా హిందూ ముస్లిం ఐక్యతగా జరుపుకునే పీర్ల పండుగను పట్టణంలో ప్రతి సంవత్సరం ఇంత ఘనంగా నిర్వహిస్తున్నటువంటి ముజావార్ లని అభినందిస్తూ ఆరో తారీకు జరగబోయే మొహరం పండుగలో ప్రజలందరూ పాల్గొనాలని పాడిపంటలు మంచిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు కార్యక్రమంలో పట్టణ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్. పట్టణ కార్యదర్శి ఎడవెల్లి వీరబాబు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్దండ వీరారెడ్డి. సోషల్ మీడియా అనీఫ్.యువ నాయకులు చలిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవి జన్మదిన వేడుకలు

### వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం

కాణిపాకం జులై 3 స్వర్ణసాగరం



కాణిపాకం ఘనంగా రవి యాదవ్ జన్మదిన వేడుకలు. గురువారం రవి యాదవ్ జన్మదిన వేడుకలను వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన బంధుమిత్రులకు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, అనంతరం అందరూ ఒక్కొక్కరుగా దుశాలవతో పుట్టినరోజు కార్యక్రమానికి విచ్చేసిన వారు ఘనంగా సన్మానించారు, అనంతరం భోజనాల కార్యక్రమాన్ని వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో , భాస్కర్ యాదవ్ ,వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, లోకేష్ యాదవ్, రిక్కీ యాదవ్, పార్థసారథి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొహరం చిన్న షరి గత్తు వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 03







అనాదికాలం నుండి హిందూ ముస్లిం ఐక్యతగా జరుపుకునే పండుగ పీర్ల పండుగని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మొహరం పీర్ల పండుగ చిన షరి గత్తు వేడుకలను కనిగిరి పట్టణంలోని 10వ వార్డులో గురువారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ మయాన మకాన్,సయ్యద్ మకాన్ లలో కొలు వుతీరిన ఇమామే హసన్,ఇమామ హుస్సేన్ ,ఇమామే ఖాసీం, అక్బర్ అలీ,బారా ఇమామ్ తదితర నామకరణాలు కలిగిన హజరత్లకు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రతి సంవత్సరం ఇంత ఘనంగా పీర్ల పండుగ నిర్వహించడం చాలా సంతోషమని పట్టణ ప్రజలందరు పాడిపంటలు మంచిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పటాన్ నసీ పటాన్ కాబు పఠాన్ కాలేషా హఠాన్ గౌస్ బాషా,మాజీ ఏ యం సి చైర్మన్ బొట్టు శ్రీనివాసులు, అరునోధర్,యస్ యన్ రసూల్ ముజావర్ల ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ గారి 51వ వారపు అన్నదాన కార్యక్రమం




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా, శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 51వ వారపు శ్రీమతి డొక్కా సీతమ్మ గారి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, మనీ, మోహన్, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరిఫ్, ఈర్ల చిరంజీవి, మహర్షి, నాగార్జున్, హనుమంతు, ప్రభాకర్, నవీన్, చందు, ముని కుమార్, రమేష్, వెంకటేష్, గరికపాటి చంద్ర (కాపునాడు నియోజకవర్గ ఇన్చార్జి), పగడాల ప్రతాప్ (కాపు టౌన్ ప్రెసిడెంట్), నాగవరం మాధవ, మురళి జొన్నలగడ్డ, రాజా, ముని చంద్ర, కవిత, బత్తెమ్మ, శారద, గాయత్రి, మరియు పర్వతాల హరికృష్ణ (రాయల్ సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు) పాల్గొన్నారు.

## పట్టిసీమ ఎత్తిపోతల పథకాల మోటార్లు ఆన్ చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



పోలవరం స్వర్ణ సాగరం

పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి మోటార్ లు ఆన్ చేసి మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నీటిని విడుదల చేశారు.అనంతరం పట్టిసీమ డెలివరీ పాయింట్ వద్ద గోదావరికి జలహారతి ఇచ్చారు.గోదావరి వరదలు వచ్చిన నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జిల్లాలను కృష్ణ డెల్టాకు శాస్త్రి యుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను కృష్ణ డెల్టాకు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు ని పోలవరం ఎమ్మెల్యే దుశ్యాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన మునీశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయశ్రీ





నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 3

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని మహాల క్ష్మి నగర్ లో గురువారం తెలుగుదేశం పార్టీ సుపరిపా లనలో తొలి అడుగు కార్యక్రమానికి షామియానా ఏర్పాటు చేస్తూ విద్యుత్ షాక్ తో మృతి చెందిన కం దుకూరి మునీశ్వర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా క్టర్ నెలవల విజయశ్రీ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.విద్యుత్ షాక్ తో కందుకూరి మునీ శ్వర్ మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మె ల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మునీశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్, నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, పలువురు నాయకులు ఉన్నారు.

## నేడు జరగబోయే ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ మైనార్టీ నాయకులు యండి ఫరిద్


స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 03



నేడు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి ఫరీద్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, గ్రామ శాఖ అధ్యక్షులతో నేరుగా సమావేశం కావడం దేశంలోనే ఇది మొదటిసారి అని వివరించారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మాట్లాడే కార్యక్రమానికి మొదటి అవకాశం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినందుకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఖర్గేతో నేరుగా కలిసి మాట్లాడే అవకాశం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు

## ఇది గమనించారా..
## పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.




## ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



## సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



## ఆ తేడా పట్టించుకోను.. ‘తమ్ముడు’తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: ‘చూసీ చూడంగానే’ తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. ‘మిడిల్‌క్లాస్ మెలొడీస్’లో సంధ్యగా, ‘స్వాతిముత్యం’లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ ‘తమ్ముడు’లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. “శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు ‘జాను’ సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి ‘తమ్ముడు’లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం” “హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. ‘బిగిల్’ తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు’ టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు” “సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని” “హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. ‘వర్ష బాగా పెర్ఫామ్ చేసింది’ అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం ‘కానిస్టేబుల్ కనకం’ వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్” అని చెప్పారు.



## హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ ష్రోఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.